నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 03 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# గాయత్రి గోశాల అభివృద్ధికి కృషి చేస్తా

## - రాష్ట్ర మంత్రి టిజీ భరత్

కర్నూలు,మేజర్ న్యూస్ ప్రతినిధి : గాయత్రి గోసేవా సమితి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గాయత్రి గోశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్ పేర్కొన్నారు. నగర శివారు లోని డోన్ రహదారిలో గల గాయత్రి గోశాలలో వెయ్యి గోవులు దాటిన సందర్బంగా దాతలకు సత్కార కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టిజీ భరత్ పాల్గొని గోమాత దర్శనం చేసుకున్నారు.


గోసేవ చేస్తున్న మంత్రి టిజీ భరత్

2లో

## వైభవంగా..
# వసంత పంచమి వేడుకలు

### శ్రీశైల దేవస్థానం నుంచి పట్టువస్త్రాల సమర్పణ






**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**

చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినరోజైన వసంత పంచమి వేడుకలు ఆదివారం కొలనుభారతిలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని సందడి నెలకొంది. వేద మంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రాంతం మారుమ్రోగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కొలనుభారతి క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేకువజామునే ఆలయంలో ఉన్న సరస్వతీ అమ్మవారికి సప్త నది జలాలచే అభిషేకించారు. అనంతరం మహన్యాసపూర్వక ఏకవర రుద్రాభిషేకాలు, సహస్ర నామ కుంకుమార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతులతో విశేష పూజలు గావించారు. రంగు రంగుల పువ్వులతో సరస్వతీ అమ్మవారిని అలంకరించారు. శ్రీశైలం దేవస్థానం నుంచి తీసుకొచ్చిన పట్టువస్త్రాలను స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆర్డీఓ నాగజ్యోతి, దేవస్థానం అధికారులు మోహన్, రామలింగారెడ్డి, ఎంపీపీ కుసుమలత, తహశీల్దార్ ఉమారాణి, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌లు తీసుకొచ్చి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి పూలమాలలతో అమ్మవారి ఫోటోను బహూకరించి సత్కరించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో బియ్యంలో బీజాక్షరాలు దిద్దించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ప్రారంభించారు. అధిక సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 510 పైగా అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.



మిగతా 2లో

# ఈ నెల 6న కర్నూలుకు హైకోర్టు జడ్జీల బృందం రాక

- మంత్రి ఎస్ఎండి ఫరూక్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనంను ఎంపిక చేసేందుకు ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నట్లు మంత్రి వివరించారు. కర్నూలులోని దిన్నెదేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్‌కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనున్నట్లు తెలిపారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## సమస్యల నిలయంగా..
# ఏపి మోడల్ స్కూల్.!




- నోడల్ అధికారినీ తనిఖీలో వెలుగులోకి.
- మెనూ పాటించలేదని వంట సిబ్బందినీ నీకదీత.!
- టైంకు మెనూ ప్రకారం సరుకులు ఇవ్వడం లేదని సాకు
- పాఠశాలలో వంటగది లేని వైనం.. రేకుల షెడ్ లోనే వంట
- బోరునీరే.. త్రాగు నీరు
- బాలికల వసతి గృహంలో సమస్యల కుప్పలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో 2016 లో ప్రారంభించబడిన ఏపి మోడల్ స్కూల్ నేడు సమస్యల నిలయంగా మారింది. శనివారం మండల నోడల్ అధికారిని శ్యామలమ్మ మండల ఎంపీడీఓ రాణెమ్మ, ఎస్ఓ. శ్రీనివాసులుతో కలసి ఏపి.మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించలేదని, పాఠశాల ఆవరణంలో ఎక్కడ చుసిన చెత్తతో దర్శనమిచ్చిందన్నారు. విద్యార్థులకు త్రాగటానికి మంచి నీరు (మినరల్ వాటర్ ) లేక బోరు నీరుతో కాలం గడుపుతూ, వంట గది లేక రేకుల షెడ్లో వంట తయారి చేస్తున్న వైనం కనిపించింది,మెనూ పాటించడం లేదు, మధ్యాహ్నం భోజనం చితికిన అన్నం టమోటా రసంతో సరిపెడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వడంలో వంట సిబ్బంది, ఇటు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం అడుగడుగునా కనిపించడంతో నోడల్ అధికారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహంలో మురుగుతో నిండిన కాలువలు,కాలువల ప్రక్కనే భోజనం చేస్తున్న బాలికలు, బాలికలకు సరిపడే డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల ఆరు బయట భోజనం చేయాల్సి వస్తుందని విద్యార్థినిలు చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

# నామినేటేడ్ పదవులపై బిజెపి దృష్టి

- మంత్రులు.. ఎమ్మెల్యేలను కలిసిన వినతిపత్రాలు
- ఆయా నియోజకవర్గాల్లో ఆశవాహుల జాబితా అందజేత
- పార్టీ కార్యకర్తలు కోసం ప్రతిపాదనలు అందచే సిన బిజెపి జిల్లా అధ్యక్షులు
- ఎన్నికల్లో అభ్యర్థులకు విజయానికి కృషి చేసిన వారికి తప్పక న్యాయం

- అభిరుచి మధు

2లో


ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను సన్మానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు


ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో సమావేశమైన అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు చేస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన వారికి సముచితస్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసిన విషయం పాఠకులకు విధితమే. నంద్యాల జిల్లాలో నామినేటెడ్ పదవులపై బిజెపి దృష్టి పెట్టింది. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులకు న్యాయం చేసే దిశగా జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు అడుగులు వేస్తున్నారు. జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి నామినేటేడ్ పదవుల్లో బిజెపి నాయకులకు, కార్యకర్తలకు స్థానం కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే మంత్రి ఫరూక్, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలను కలిశారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు

**(మొదటిపేజీ తరువాయి)** జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలిరావడంతో క్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొంది. క్యూ లైన్‌లు, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని అక్షరాభ్యాస కార్యక్రమంను నిర్వహించారు. సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ మహేష్ నాయుడు క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తమ చిన్నారులకు మంచి విద్యా బుద్ధులు సంకల్పించాలనే సదుద్దేశ్యంతో అమ్మవారి సన్నిధిలో బీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సమీపంలో కాశిరెడ్డినాయన ఉచిత అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. వాసవి సత్రంలోనూ ఉచిత అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు సిఐ సురేష్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారపు రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయత్రి గోశాల అభివృద్ధికి కృషి చేస్తా

**(మొదటిపేజీ తరువాయి)** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోసేవ చేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని ప్రతిఒక్కరు గోసేవ చేయాలన్నారు. గోశాల ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదన్నారు. అవసర మైతే గోశాలలో గుడి కట్టించేందుకు ఆలోచించాలని గోవులకు సంతృప్తిగా పశ్రుగాసం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం దాతను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు టిజీ శివరాజ్,గోశాల అధ్యక్షులు జగదీష్ గుప్త,ఇల్లూరి లక్ష్మయ్య,విజయ్‌కుమార్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల నిలయంగా ఏపి మోడల్ స్కూల్.!

**(మొదటిపేజీ తరువాయి)**

ఎక్కడ మినరల్ వాటర్ లేక బోరునీరే త్రాగుతున్న బాల బాలికలు. పాఠశాల పరిశుభ్రత, భోజనంలో మెనూ పాటించడం లేదని, పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పాఠశాల సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల గురించి జిల్లా అధికారులకు రిపోర్ట్ చేస్తామన్ని నోడల్ అధికారినీ తెలిపారు. అనంతరం పది,ఇంటర్ విద్యార్థులతో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు కష్టం తో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాదించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రతేక సమావేశం నిర్వహించి పది, ఇంటర్ పరీక్షలకు ప్రతేక తరగతులు తీసుకోవాలని, పిల్లలతో స్నేహాభావంతో మెలగి వెంకబడిన పిల్లలకు ప్రతేక శ్రద్ధ తీసుకువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారిని శ్యామలమ్మ, ఎంపీడీఓ. రాణెమ్మ,ఎస్ఓ. శ్రీనివాసులు,ఏపిఓ. రామన్న తదితరులు పాల్గొన్నారు.

# నామినేటేడ్ పదవులపై బిజెపి దృష్టి

**(మొదటిపేజీ తరువాయి)**

పార్టీలోని ఆశావాహుల జాబితాపై కసరత్తు చేసిన బిజెపి అధ్యక్షులు ప్రతిపాదనలు అందచేశారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను మంత్రి, ఎమ్మెల్యేలకు వివరిస్తున్నారు. ప్రధానంగా జిల్లా నామినేటేడ్ పదవుల్లో బిజెపికి సముచిత స్థానం కల్పించాలని కోరుతున్నారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభిరుచి మధు గత వారం రోజుల నుంచి పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్‌లతో సమావేశాలను ఏర్పాటు చేసి వారి నుంచి అభిప్రాయాలను తీసుకున్నారు. జిల్లాలోని నియోజకవర్గాల ఇంచార్జిలతో మాట్లాడిన అభిరుచి మధు అయా నియోజకవర్గాల్లోని ఆశావాహుల జాబితాలను సిద్ధం చేశారు. బిజెపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు ఆశావాహుల జాబితాలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రతిపాదనలు రూపొందించారు. శనివారం మంత్రి ఫరూక్‌ను టిడిపి కార్యాలయంలో కలిసి ప్రతిపాదిత జాబితాను అందచేసిన విషయం పాఠకులకు విధితమే. ఇద్దరి మధ్య సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అంశాలతో పాటు ప్రస్తుతం జిల్లాలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కూటమి విజయానికి కృషి చేసిన వారికి నామినేటెడ్ పద వుల్లో అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తోంది. తాజాగా ఆదివారం అభిరుచి మధు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలను కలిసిరు. ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన జిల్లాలో రాజకీయ అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తదితర అంశాలపై చ ర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అభివృద్ధి కోసం పాటు పడిన, ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని 'మేజర్‌న్యూస్'కు తెలిపారు.

## మదరసా విద్యార్థులకు బహుమతులు అందజేత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఏడాది ఖురాన్‌కు సంబంధించి మదరసా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నట్లు మదరసా దారుల్ ఉలూమ్ సబీఎల్ మౌమినిన్ చైర్మెన్ మౌలానా మహబాషా రషాది తెలిపారు. ఆదివారం బొమ్మలసత్రంలోని మదరసాలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టిలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. చదువుకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తుందన్నారు. ప్రతిఒక్కరు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్‌ల సంఘం అధ్యక్షులు అంజీర్ బాషా, జాకీర్ అహమ్మద్, చాబోలు ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణ సమీపంలోని రాజమాతా రైస్ మిల్లు వద్ద ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బోయరేవుల గ్రామానికి చెందిన వడ్డె మల్లికార్జున పని నిమిత్తం వెలుగోడుకు వచ్చి తిరిగి బోయరేవుల గ్రామానికి బైక్ మీద బయలుదేరాడు. నంద్యాల వైపు వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చి మోటర్ సైకిల్‌ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన మల్లికార్జునను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై విష్ణు నారాయణ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్.నాగులవరం దేవాలయంలో హుండీ చోరీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రుద్రవరం మండలం ఆర్.నాగులవరం గ్రామంలోని నాగరపమ్మ దేవాలయంలోని హుండీ చోరీకి గురైంది. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ దేవత ఆలయంలోని హుండీని దొంగలించినట్లు గ్రామస్తులు తెలిపారు. సిసి కెమెరాలు లేకపోవడంతో దొంగలను గుర్తించలేకపోతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆలయ నిర్వాహకులు స్పందించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ఉద్యోగుల సమస్యల పై అవిశ్రాంతంగా పోరాడుతున్న ఏకైక సంఘం ఏపీజిఇఎ

**– కాకినాడ జిల్లా తృతీయ కౌన్సిల్ సమావేశం లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప,**





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యల పై అవిశ్రాంతంగా పోరాడుతున్న ఏకె క సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగు ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్య నారాయణ అన్నారు. ఆదివారం కాకినాడ జిల్లా తృతీయ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, సిటీ అధ్యక్షులు సత్యం, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షులు కె ఆర్ సూర్య నారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని ఉద్యోగ సంఘాలలో వారి కుల మత ప్రాతిపదికన లేదా ధన, అంగ భలంతో చూసి వారు నాయకులుగా చెలామణి అవుతున్నారు అని, ప్రభుత్వం మారినప్పుడల్లా వారి వారి వర్గాలను చూసి నాయకులను చేయటం వలన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావ డం లేదని, ఈ విధానానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కానీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లో మాత్రం అలా కాకుండా విజ్ఞానం తో సమస్యలు పరిష్కరించే వారే నాయకులు గా ఉన్నారు అని అదే విధంగా ప్రస్తుతం ఉద్యోగుల సమస్యల పై అవిశ్రాంతంగా పోరాడుతున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు అని, ప్రస్తుత ప్రభుత్వంలో వాటిని త్వరిత గతిన చెల్లింపులకు కార్యాచరణ ప్రకటించాలని, రాబోయే బడ్జెట్ లో మధ్యంతర భృతి కి బడ్జెట్ కేటాయింపులు చేయాలని అస్తవ్యస్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిచండం లో రేషనలైజేషన్ తో సమస్యలు మరింత జటిలం కాకుండా చూడాలని వారికి సర్వీసు రూల్స్ ఏర్పాటు చేయాలని అదే విధంగా రవాణా ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం తరువాత ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని వేదిక నుండి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో కాకినాడ జిల్లా అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి రాంబాబు ఆద్వర్యంలో జిల్లా సంఘం ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లో వెన్ను దన్నుగా అంటారు అని సభకు విచ్చేసిన ఉద్యోగులకు రాష్ట్ర అధ్యక్షులు హామి ఇచ్చారు అని జిల్లా అద్యక్షులు నాగేంద్రప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు పాపరావు, రాష్ట్ర కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, యుగంధర్, భూపతి రాజ రవీంద్ర మరియు ఐక్య వేదిక జనరల్ సెక్రటరీ బాజి పఠాన్ కాకినాడ జిల్లా లోని అన్ని తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు మరియు నలుమూలల నుండి వచ్చిన ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు అని నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప తెలిపారు.

## నేడు బొమ్మిరెడ్డి పల్లిలో బండలాగుడు పోటీలు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో పామయ్య తిరుణాల సందర్భంగా అఖిలభారత ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ శైలజ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన వృషభాలకు మొదటి బహుమతి రూ, 50,000 వేల రూపాయలు, రెండవ బహుమతి రూ,40,000 వేల రూపాయలు మూడవ బహుమతి రూ, 30,000 వేల రూపాయలు నాలుగవ బహుమతి రూ, 20వేల రూపాయలు ఐదవ బహుమతి రూ,10,000 రూపాయలు ఆరవ బహుమతి రూ,5,000 రూపాయలు బొమ్మిరెడ్డి పల్లి గ్రామ ప్రజల తరపున నుండే ఈ బహుమతులను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలన్నారు. నేడు ఉదయం 9 గంటలకి చీటీలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 7981820071,9502188282,9676515456, 9502 447140 కి ఈ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జూనియర్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు




**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శ్రీసరస్వతి దేవి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాబ్యాసం కొరకు కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతల అండదండలు మరవలేనిదని, వారికి కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుతున్నామన్నారు. అదేవిధంగా దాతలు బీసి.విజయ్‌కుమార్ వారి కుటుంబ సభ్యులు శ్రీసర స్వతి అమ్మవారి విగ్రహాన్ని కళాశాలకు ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. అమ్మవారి విగ్రహ ఏర్పాటు కొరకు నిర్వహించిన కార్యక్రమానికి వచ్చిన అద్యాపకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు రాజా నారాయణమూర్తి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయండి



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది రైతులు, ప్రజలు వివిధ పనుల మీద క్రిష్ణగిరి మండల నుండి, ఉలిందకొండ, లద్దగిరి, బేతంచెర్ల మండలం పెండకల్లు, నన్నూరు మండలం ఉయ్యాలవాడ గ్రామాల నుండి వందల మంది ప్రజలు ప్రతిరోజు వెల్దుర్తి పట్టణానికి వస్తుంటారని అనేక మంది నిరుపేదలు పనుల మీద వెల్దుర్తికి వస్తుంటారన్నారు. అనేకమంది ఆకలితో బాధపడటం జరుగుతుందని, హోటళ్ళలో భోజనం రూ.80లు పెట్టే పరిస్థితులు లేవని, ఆకలి, దాహంతో ఖాళీ కడుపులతోనే టీలు తాగుతూ ఆకలి చంపుకొని తమ పనులు చేసుకుంటూ వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున మండల కేంద్రమైన వెల్దుర్తిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే రైతులకు, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఎంతో మందికి ఉపయోగకరంగా ఉండేందుకు అన్నక్యాంటీన్‌ను ఏర్పాటు చేసి రైతులు, వ్యవసాయ కూలీలు మరియు అన్ని ప్రజాసంఘాల నాయకులు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అద్యక్షులు హరిసింహనాయుడు కోరారు.

# ప్రశాంతంగా ఎన్సిసి పరీక్షలు





**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని నెహ్రూ హై స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఎన్సిసి ఏ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ 28 ఆంధ్ర బెటాలియన్ జె సి ఓ జత్తార్ సింగ్ వన్ ఆంధ్ర మెడికల్ ... అవసరమని తెలియజేశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ నాయక్ రాజీవ్ కుమార్,నైన్ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కు చెందిన నాయక్ సేబిన్ మరియు నెహ్రూ హై స్కూల్ అసోసియేట్ ఎం సి ఆఫీసర్ నాగరాజు మరియు నాగ స్వామి కోవెలకుంట్ల జ్యోతి హై స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ మహేంద్ర మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వర్టు సైడ్ డివైడర్ ను ఢీకొన్న బస్సు





**ఆలూరు,మేజర్ న్యూస్..** ఆలూరు పట్టణంలో ఆదోని నుండి బళ్లారికి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు నంబరు %ఖూ% 38- 4759 అదుపు తప్పి సాయిబాబా దేవాలయం ఎదురుగా ఉన్న లింగాయతి హొటల్ పక్కన జాతీయ రహదారిపై నిర్మించిన కల్వర్టు సైడ్ డివైడర్ ను ఢీ కొట్టడంతో డ్రైవర్ సృహతప్పి పోయారు.డ్రైవర్ ను ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.బస్సు సైడ్ డివైడర్ పైకి ఎక్కడంతో పక్కన పెద్ద కాలువలోకి బస్సు పడకుండా డివైడర్ అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం నుండి బయట పడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిసింది. బస్సు డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం తో పాటు బస్సు యాజమాన్యం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం- సిపిఎం



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ఢిల్లీ పార్లమెంట్‌లో 2025-26కు సంబంధించిన బడ్జెట్‌ను ప్రకటించడం జరిగిందని అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని సిపిఎం నాయకులు పక్కీర్ సాహెబ్, ఎం.కర్ణ, గోపాల కృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని 80 బన్నూరులో బడ్జెట్ జిరాక్స్ పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి, నిరుద్యోగం, పన్నుల భారాలపై సామాన్యులు ఆశలు పెట్టుకున్నారని అన్నారు. వారి ఆశలు నిరాశలయ్యాయని అన్నారు. నిధుల కేటాయింపులో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, పోలవరం, ప్రత్యేక హోదా అంశాల ఊసే లేదని అన్నారు. వ్యవసాయ దివాలా తీసేలా బడ్జెట్ ఉందని అన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాము, ఉస్మాన్, దేవరాజు, షేక్షా వలి, నడిపన్న, శ్రీనివాసులు, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి : సిపిఐ



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** హమాలి, రిక్షా కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. హమాలీ, రిక్షా కార్మికులతో ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని, అదేవిధంగా గృహాలను నిర్మిస్తామని హామిచ్చారని, అయితే నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేయడం దారుణమన్నారు. కావున ప్రభుత్వం ఇంటి స్థలాలు, అర్హులైన పేదలకు పించన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలి, రిక్షా యూనియన్ నాయకులు శ్రీను, నాగన్న, పెద్దు, గోవిందు, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పోలేరమ్మ విగ్ర హ ప్రతిష్ట



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తూడిచెర్ల మజారా గ్రామమైన శంకర మల్లయ్య కొట్టాల గ్రామంలో గత నెల 31వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం శ్రీశ్రీ పోలేరమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. గ్రామంలో మంగళ వాయిధ్యాల మధ్య ఊరేగించి వేద మంత్రాల మధ్య విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంను గొడ్డ సుధాకర్, గొడ్డ నాగమణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం తూడిచెర్ల, కనకయ్య కొట్టాల, శంకర మల్లయ్య కొట్టాల ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి..



**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ పాటిల్ ను ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం కర్నూలు ఎస్పీ కార్యాలయం లో బదిలీపై వచ్చి కొత్తగా భాద్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసి ఆలూరు నియోజకవర్గంలో శాంతి భద్రతలపై చర్చించారు. నియోజకవర్గంలో ఫ్యాక్సన్,మట్కా, పేకాట,అక్రమ మద్యం పై దృష్టి సారించాలని వారు జిల్లా ఎస్పీని కోరారు.

# దివ్యాంగుల పింఛన్లు తొలగించడం దారుణం

**డోన్, మేజర్‌న్యూస్‌:** దివ్యాంగులకు అన్ని రకాల పరీక్షలు చేసి సదరం సర్టిఫికేట్లను ముగ్గురు వైద్యులు పరిశీలించిన తరువాత ఆసుపత్రి సూపరిండెంట్ పర్యవేక్షణలో మరోసారి పరిశీలించి దివ్యాంగులకు సర్టిఫికేట్లను మంజూరు చేస్తారు. కాని ప్రభుత్వం దివ్యాంగులకు పింఛన్లు తొలగించడం దారుణమని జాతీయ బీసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఏఈ.నాగరాజుగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీసి సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు మెడికల్ బోర్డు ద్వారా అందించిన సర్టిఫికేట్ల ఆధారంగా చేసుకొని వారికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది. కాని ప్రభుత్వం మాత్రం వాటిలో కూడా అనర్హతవి ఉన్నాయంటూ దివ్యాంగులకు పింఛన్లు నిలుపుదల చేయడం దారుణమన్నారు. కావున దివ్యాంగులకు పింఛన్లు సక్రమంగా అందజేయాలని, లేనిపక్షంలో జాతీయ బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజావైద్యాల కింద హైకోర్టు నందు వైద్యులపై దావా వేస్తామన్నారు.

2డిఎన్‌ఇ06ః మాట్లాడుతున్న ఏఈ.నాగరాజుగౌడ్

సూర్య

సోమవారం | 03 ఫిబ్రవరి 2025

# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**నంద్యాల టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణం లోని సంజీ వనగర్ లో ఉన్న శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశా ల లో హంస వాహిని, విద్యాప్రదాయినీ, జ్ఞాన స్వరూ పిణి అయిన సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించు కొని ఆదివారం నిర్వహించిన 'వసంత పంచమి' వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమమునకు శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ , డాక్టర్ రామకృష్ణా రెడ్డి మరియు జనార్ధనరెడ్డి ముఖ్య అతి ధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా విద్యనభ్యసించుటకు పాఠశాలకు విచ్చేసి న చిన్నారులకు పలక,బలపం పట్టి అక్షరాభ్యాసం చే



యించారు. అలాగే వసంత పంచమి వేడుక గురించి మరియు విశిష్టతను గురించి చక్కగా వివరించారు. ఈ వసంత పంచమి నాడు బాసర, కొలనుభారతి వంటి క్షేత్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి నట్లయితే వారు వాక్శుద్ధి,సత్ప్రవర్తన కలిగి గొప్పవార వుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారు లకు పలకలను, బ్యాగులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వసంత పంచమి వేడుకలను విజయవంతం చేశారు.

# శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి




మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్

**కల్లూరు,మేజర్ న్యూస్ :** భారతదేశంలో 15కోట్ల జనాభా కలిగిన బంజారాల ఆరాధ్యదైవం గురువు సంఘ సంస్కర్త శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బంజారా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం బిర్లా కాంపౌండ్‌లోని బంజారా లంబాడి హక్కుల పోరాట సమితి కార్యాలయం నందు నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లాల నాయకుల సమావేశం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 15కోట్ల పైబడి జనాభా కలిగిన బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. అలాగే 40నియోజకవర్గాలలో ఉన్న బంజారా లంబాడి ప్రజల కోసం ప్రతినియో జకవర్గంలో లేదా మండల హెడ్ క్వార్టర్‌లో రాష్ట్ర ప్రభుత్వమే గిరిజన నిధులతో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరిగే ఫిబవరి 13,14,15వ తేదీలలో అధికారికంగా జయంతి ఉత్సవాలు జరపాలన్నారు. రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటిం చాలని కూటమి ప్రభుత్వానికి బంజారాల తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోర్ సంస్కృతి నిర్వహణ కమిటీ సభ్యులు రంగస్వామి నాయక్,సీమ కృష్ణ,రాథోడ్,షెడ్యూల్ ట్రైబ్స్ ఫెడరేషన్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు నేనావత్ రాము నాయక్,విద్యార్థి నాయకులు రామాంజనేయ, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా ఉచిత వైద్యసేవలు

**కర్నూలు ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్ :** హెచ్‌డిసిటి ,సేవా భారతి ఆద్వర్యంలో మూడేళ్లుగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అశ్విని ఆసుప్రతి అధినేత, సేవా భారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కర్నూలు నగరంలో హెచ్‌డిసిటి మరియు సేవా భారతి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవా కేంద్రంలో ఎక్సరే,రక్తపరీక్ష సేవలు ఆదివారం నుండి అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరల కంటే చాలా తక్కువ ఖర్చుతో ఈ సౌకర్యాలను ఎవరైనా ఉపయోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఈ ఆసుప్రతి అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. వైద్య సేవలతో పాటు అందుబాటులోకి వచ్చిన ఎక్సరే,రక్తపరీక్ష సర్వీసుల ను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సేవా భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అంతకుముందు ఎక్సరే,రక్త పరీక్ష కేంద్రాన్ని సేవా భారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఎస్ఎస్ నగర సంఘ్ చాలక్ డాక్టర్ వాసురెడ్డి,డాక్టర్ అనంత్ తదితరులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి




మాట్లాడుతున్న లింగం శ్రీనివాసులు

జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రము ఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సీతారాం,డాక్టర్ అనంత్ ,డాక్టర్ సుదర్శన్‌రెడ్డి,డాక్టర్ సుబ్బారెడ్డి,డాక్టర్ వెంక టరమణ,డాక్టర్ ఇందిర,హెచ్‌డిసిటి నిర్వాహకులు దిలీప్,అమిత్,నలిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆదివారం విద్యార్థినిలకు ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉదయానంద కారికినోస్ క్యాన్సర్ సెంటర్ గైకనాలజిస్ట్ డాక్టర్ గీతావాణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థి నులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. మహిళల్లో బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్ వంటి విషయాలను బహిర్గతం చేయడానికి మొహమాటం పడితే భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించగలిగితే చికిత్స ద్వారా నిరోధించగలమన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ ప్రపం,చ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆధ్వ ర్యంలో మహిళలకు రూ.7వేలు పరీక్షలను రూ.1850లకు, పురుషులకు రూ.1300ల పరీక్షలను రూ.700లకు చేయడం జరుగుతుందన్నారు. కళా శాల మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు క్యాన్సర్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ గీతావాణి

## ఏపీయూఎస్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



సరస్వతి మాత ఫోటోకు పూలమాల వేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆళ్ళగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో ఏపీ యు ఎస్ ఆవిర్భావ దినోత్స వం మరియు వసంతపం చమి వేడుకలుస్థానిక రామా లయం శ్రీ భారతీ విద్యామం దిరం లో జరిగాయి. మం డల అధ్యక్షులు కె . సంజీవ రాయుడు అధ్యక్షతన సరస్వతి మాత మరియు అహల్యాబాయ్ హెూల్కర్ చిత్రపటా లకు పూలమాలలు వేసి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పతాకాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న జిల్లా గౌరవా ధ్యక్షులు వి. సుధాకర్ రావు మాట్లాడుతూ దేశ నిర్మాణం కోసం విద్య ,విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల హితం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఆపస్ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది అన్నారు. ఉపాధ్యాయుల చైతన్య పరచుటకు ఆపస్ అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బుచ్చి బాబు రెడ్డి, రామాంజనేయులు, మల్లికార్జున రాజు,వెంకట రమేష్, విప్రనారాయణ ఆచారి, రామక్రిష్ణ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనాలి

- డాక్టర్ శంకర్ శర్మ




**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనాలని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. పెద్ద మార్కెట్ వద్దనున్న బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు యునివర్సల్ కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టును కరాటే మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథిగా వచ్చి వివిధ రకాల కరాటే బెల్ట్ లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ బ్రూస్లీ సినిమా ఎంటర్ ది డ్రాగన్ సినిమా చూసిన తర్వాత మార్షల్ ఆర్ట్స్ గురించి తనకు తెలిసిందన్నారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల ఆరో గ్యంగా ఉండవచ్చని అందువల్లే మార్షల్ ఆర్ట్స్ ను విద్యార్థులచే ప్రొత్సహి స్తున్నామని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఆనా రోగ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటన్నింటికి కారణం శరీరానికి శ్రమ లేకపోవడమే అన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో ప్రాణాయామం, యోగా, వ్యాయమం ఉండడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఆర్ట్ ఫిషల్ ఇంటల్ జెన్స్ గురించి తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉం దన్నారు. విద్యార్థులను కరాటే లో ప్రొత్సహించడం కోసం డాక్టర్ శంకర్ శర్మ హాట్ బాక్స్ లను అందజేశారు. కరాటే మాస్టర్స్ టీ. శ్రీనివాసులు, కే. సుదాకర్, యం. క్రాంతి, కే. చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డకు చేరుకున్న ఉత్సవ పల్లకి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పారువేట ఉత్సవాల లో భాగంగా అహెూబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవ పల్లకి ఆదివారం మధ్యాహ్నం ఆళ్లగడ్డ పట్టణం చేరుకుంది. ఉదయం పడకల గ్రామంలో ప్రత్యేక పూజలు అందుకున్న స్వామి పల్లకి మున్సిపాలిటీ కేంద్రమైన ఆళ్లగడ్డకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు అహెూబిలం ఉత్సవ పల్లకికి స్వాగతం పలికారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న ప్రభుత్వ తెలుపుపై కొలువుదిరిన ఉత్సవ పల్లకి కి మున్సిపాలిటీ అధికారులు, సబ్ ట్రెజరీ అధికారులు, రెవెన్యూ అధికారులు, డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, పట్టణ సీఐ చిరంజీవి తమ సిబ్బందితో కలిసి వచ్చి స్వామిని దర్శించుకు న్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఐదు రోజులపాటు స్వామి పల్లకి పర్యటించి ఆయా వీధులలో ఉన్న తెలుపులపై ఆశీనుడై భక్తుల నుండి పూజలు అం దుకోనున్నారు. ఆళ్లగడ్డ గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.



స్వామి దర్శించుకుంటున్న డిఎస్పి ప్రమోద్ సిఐ చిరంజీవి

## ఎమ్మెల్యే బీవీని కలిసిన టౌన్ బ్యాంక్ నూతన పాలక వర్గం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 7వ తేదీ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యేకు వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నూతన టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండ నర్సప్ప, డైరెక్టర్లు రవికుమార్, నవీన్ కుమార్, మహబూబ్ బాషా, షాలేము, నరసింహులు, గిరి, వెంకటేశ్వర రెడ్డి, రాజు, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలు



గెలుపొందిన వారికి కప్‌ను అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలో రామకృష్ణ పీజీ కళాశాలలో జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలు క్రీడాభారతి గౌరవాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈకార్యక్రమానికి అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, క్రీడాభారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి, రామకృష్ణ పీజీ కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూధన్, శ్యాంసుదర్‌గుప్త, మల్లికార్జున సుబ్బారెడ్డి, ఏపీ స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీరెడ్డి, నవనంది పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ 28 జూనియర్ నేషనల్ సెపక్‌తక్రా గేమ్ నంద్యాలలో ఆడడం చాలా సంతోషంగా ఉందని ఓటమి గెలుపులు సహజమని ఓడినవారు మళ్ళీ ఆడి గెలవాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, నాగరాజు, శివరాంరెడ్డి, ఓబులేసు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అరికెర మాల మల్లేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం అరికెర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాల మల్లేశ్వర స్వామి దేవాలయంలో ద్వజస్థంబ,నవ గ్రహాల ప్రతిష్ట, అలాగే పొలిమేర మారెమ్మ అవ్వ, కొల్లాపురమ్మ దేవి ఆలయాలలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అలాగే దేవాలయ నిర్మాణానికి 20 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు గ్రామాలకు శాంతిని శుభాలను అందిస్తాయని అన్నారు.మాల మల్లేశ్వరస్వామి, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కొకన్వీనర్ వీరేష్,మల్లికార్జున, గోపాల్,తిక్కస్వామి, వెంకటేష్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మాల మల్లేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే విరుపాక్షి

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం
# ఫీజుపోరు బాట పోస్టరు విడుదల




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోని, మేజర్ న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్దం కావాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు, వైఎస్సార్సిపి నాయకులు ఫీజు పోరు బాట పోస్టరును విడుదల చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను పూర్తిగా నిలిపేసింది. కళాశాల యజమాన్యాలు ఫీజు చెల్లించకపోవడంతో విద్యార్థులను తరగతులకు అనుమతించడం లేదు. విద్యార్థుల హక్కులను కాపాడే ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 5న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్‌ల వద్ద ఫీజు పోరు విద్యాదీవెన కింద రూ.2,800 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, వసతి దీవెన కింద రూ.1,100కోట్ల బకాయిలను చెల్లించాలని, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులను తగరతులకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులుఇసాక్, ఉమేష్, కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి, చలపతి, బాలాజీ, ముంబతి స్వామి, రామలింగేశ్వరయాదవ్, వైఎస్సార్సిపి నాయకులు ఏసేబు, సర్పంచ్ రామాంజి, ఎరుకుల రమేష్, నారాయణ, అయ్యప్ప, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడిలా కేంద్ర బడ్జెట్..



మాట్లాడుతున్న మురళీకృష్ణ

**: కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు,కోడుమూరు మాజీ ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ**

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిలా ఉందని కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు,కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు పి మురళీకృష్ణ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌గా,రైతు వ్యతిరేక బడ్జెట్‌గా ఉందన్నారు. మద్దతు ధరలు,రుణమాఫీ ప్రస్తావన లేదని,పంటల భీమాకు నిధులు కేటాయింపు లేకపోవడం రైతులను నిరాశ పరిచిందని తెలియజేశారు. ప్రజలను మోసగించేలా రూపొందించిన బడ్జెట్ అని పదేళ్లలో రూ. 54.18లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసి ఇప్పుడు రూ.12లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని కేంద్రం వంచిస్తుందన్నారు. యువత,మహిళలకు మొండి చేయి చూపించారని దళితులు,మైనార్టీలు,బిసిలకు విద్య,వైద్య ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా ఎరువుల సబ్సిడీకి నిధులు కేటాయింపు లేకపోవడం ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ భీమాకు నిధులు కేటాయింపు కోత పెట్టడం,వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విధంగా నిధులు కేటాయింపు లేకపోవడం ప్రధానంగా డ్రిప్ స్పింకర్ల,వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్‌టి తగ్గించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే మాటలు తృణధాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం,గోడౌన్స్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని చెబుతూనే ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధికి నిధులు కోతపెట్టడం అంటే రైతులకు ఏమాత్రం ఆదుకునే పరిస్థితిలో ఈ బడ్జెట్ లేదని విమర్శించారు. కావున రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధులు కేటాయింపు లేకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేకపోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు.

# ఆదిత్య పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



పల్లక పట్టాల్సిన చేతులు ఆధునిక చరవాణి పట్టిన దృశ్యం

**కల్లూరు,మేజర్ న్యూస్ :** వసంత పంచమి పురస్కరించుకుని కల్లూరు పరిధిలో గల ఆదిత్య పాఠశాలలో ఆదివారం వసంత పంచమి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవాయ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సరస్వతీ మాత పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే ఎంతో మంచిదని కరస్పాండెంట్ వాసుదేవాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
## ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని సీడ్స్ ఫీల్డ్ అధికారులు, సిబ్బంది ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్రంలోని సీడ్స్ ఫీల్డ్ అధికారులు పట్టణంలోని ఏపిఎస్ఎస్‌డిసి ఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్‌వైజర్లు వి.శివశంకర్, పి.పవన్‌కుమార్, జి.నరసారెడ్డి, జి.సురేష్, పి.శ్రీనివాసులు, జి.కుమార్, సురేష్, షిఫ్ట్ ఆపరేటర్లు పి.శ్రీకృష్ణ, ఇమామ్ హుస్సేన్, ఎస్‌కె.రబ్బానీలు పాల్గొన్నారు.



ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని పుష్పగుచ్చం అందిస్తున్న సీడ్స్ ఫీల్డ్ అధికారులు

# మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు ఎవరైనా నిర్వహిస్తే వారి పై కఠినచర్యలు తీసుకుంటామని సీఐ గంగాధర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం బెల్ట్ షాపుల నిర్వాహకుల పైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారిపై కఠిన మైన కేసులు నమోదు చేస్తామన్నారు. ఇసుకను ఉచితం మాటున అక్రమ రవాణా చేస్తే చర్యలు తీస కుంటామన్నారు. ఉచిత ఇసుక కావాల్సినవారు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహన తనిఖీలు చేసి వారిపై కేసులు పెడతామని తెలిపారు. బహిరంగ ప్రదేశంలో రోడ్డుకు పక్కన కూర్చొని మద్యం సేవిస్తే కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని అన్నారు. విజిబుల్ పోలీసింగ్లో బాగంగా వాహనాల తనిఖీ నిర్వహించడంలో హెల్మెట్ లేకున్నా, లైసెన్స్ లేకున్నా సంబందిత పత్రాలను చూపక పోయిన ఎంవీ కేసులు పెడతామని హెచ్చరించారు. గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను కోరారు.



మాట్లాడుతున్న సీఐ గంగాధర్

# మెగా మెడికల్ క్యాంప్

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహాదేవాపురం గ్రామంలో నంద్యాల శ్యామల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జన్ డా.సంజీవ, గైనకాలజిస్ట్ డా. శ్యామల, ఆర్థోపెడిక్ డా.మాబు సుభాన్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. గాజులపల్లె, మహాదేవాపురం, మోతుకూండ, తదితర గ్రామాల నుంచి దాదాపు వెయ్యి మంది ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. గర్భిణీ మహిళలకు ప్రత్యేక శ్రద్ధ చూపి వైద్య సేవలు అందించారు. సుమారు 500 మంది రోగులకు షుగర్, హెచ్‌బి, రక్త పరీక్షలు నిర్వహించారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్స చేసినట్లు శ్యామల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ నరహరి, నరసింహ, రామకృష్ణ, హరిశ్చంద్ర, తదితరులు పాల్గొన్నారు.




వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

# నూతన వధూవరులపై దాడి హేయమైన చర్య..

- రాజకీయంగా ఎదుర్కొనలేక దాడులు.
- పథకం ప్రకారమే దాడి.
- వారం క్రితమే దళిత మాదిగ వర్గంపై దాడి.
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.
- వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దూరు సుభాష్ చంద్రబోస్.


కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు ఆటోలో తరలిస్తున్న దృశ్యం.


గాయపడిన బోయ సామాజిక వర్గీయులు


బాధిత కుటుంబ మహిళలతో మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో గత శుక్రవారం నాడు బోయ సామాజిక వర్గానికి చెందిన శివ,మల్లీశ్వరి పెళ్లి వేడుక సందర్భంగా రాత్రి మెరవని ఊరేగింపు జరుపుకుంటుండగా అదేగ్రామానికి చెందిన కొందరు దుండగులు మెరువని వాహనంపై రాళ్ళ దాడిచేసి పెళ్లి కుమా రుడిని, పెళ్లి కుమార్తెను గాయపర్చడమే కాకుండా నూతన వధూవరుల బంధువుల ఇళ్లపై వేట కొడవళ్ళు ,రాడ్లతో విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరచడం హేయమైన చర్య అని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దూరు సుభాష్ చంద్ర బోస్ అన్నారు.ఈ మేరకు సుభాష్ ఆదివారం నాడు బెళగల్ గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాల మహి ళలను పరామర్శించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నూతన వధూవరుల మెరువనిఊరేగింపు అన్న జాలి,దయ లేకుండా మెరువని ఊరే గింపు వాహనానికి ఉద్దేశపూర్వకంగా ఆటో అడ్డంపెట్టి అన్యాయంగా గొడవపెట్టుకోవడమే కాకుండా ఊరేగింపు వాహనంపై రాళ్ళ దాడి చేయడంతో నూతన వధూవరులు రాళ్ళ దాడిలో గాయపడ్డారని తెలిపారు.అంతేకాకుండా వేటకొడవళ్ళు ,రాడ్లతో మా ఇళ్లపై దాడిచేసి మేకల రాముడు,తిమ్మన్న, బండ రాముడు,బాలరాజు తదితరులను తల,కాళ్లపై విచక్షణారహితంగా వేటకొడవలతో నరకడంవల్ల విపరీతమైన రక్తగాయాలతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చావుబతుకుల్లో ఉన్నారని తెలిపారు.రాజకీయ కక్షతో వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో మా వాళ్ళు ఎవరూ పోటీ చేయకుండా బెదిరించాలనే ఉద్దేశంతో అధికార పార్టీ అండదండలతో మా ఇళ్లపై దాడులు చేశారని తెలుపుతూ మహిళలు కన్నీటిపర్యంతమయ్యారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ఉద్దేశ్య పూర్వకంగా దాడిచేసిన వారిపై హత్యాప్రయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ ఒత్తిళ్లకు లోను కాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సుభాష్ డిమాండ్ చేశారు. భాధిత కుటుంబాలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులకు సుభాష్ విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 4 వ తేదీ క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహణ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి, నంద్యాల మహిళా వైద్య విభాగం సంయుక్త నిర్వహణలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఉదయానంద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవరెడ్డి, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగ అధ్యక్షురాలు డాక్టర్ కల్పన వివరాలు తెలియజేశారు. 4వ తేదీ మంగళవారం ఉదయం ఉదయానంద ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభిస్తారని తెలిపారు. ర్యాలీ అనంతరం క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాల విడుదల, టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10:00 నుండి ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సు లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించే ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు, రాయితీతో 15 వందల రూపాయల ఖరీదు అయ్యే హెచ్ పి వి వైరస్ పరీక్ష వెయ్యి రూపాయలకు,రొమ్ము క్యాన్సర్ గుర్తించడానికి చేసే మామోగ్రామ్ మూడు వేల రూపాయల బదులు 500 రూపాయలకు, అవసరమైన వారికి గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గుర్తించడానికి 5000 రూపాయల విలువ చేసే కోల్పోస్కోప్ పూర్తి ఉచితంగా, 18 సంవత్సరాలు దాటిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ రాయితీ ధరలో అందుబాటులో ఉంటాయి. ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ చికిత్స నిపుణులు డాక్టర్ సుష్మిత, క్యాన్సర్ రేడియేషన్ చికిత్స నిపుణులు డాక్టర్ సురేఖ ఈ శిబిరంలో పాల్గొంటారు. మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడానికి, సరైన చికిత్స అందించడం ద్వారా పూర్తిగా ఆ వ్యాధి బారిన పడకుండా ఉండడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తాయి అన్నారు. క్యాన్సర్ లక్షణాలు వచ్చినప్పుడే పరీక్షలు చేయించు కోవడం సరికాదని, ఆ లక్షణాలు వచ్చిన తర్వాత క్యాన్సర్ త్వరిత గతిన ముదిరే అవకాశం ఉంటుందని, అందుకే ఈ పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అదే రోజు సాయంత్రం రామకృష్ణ పిజి కళాశాల లో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని, ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గోనెగండ్లలో పెరుగుతున్న సైబర్ నేరాలు

- మాజీ సైనికుడికి రూ.3లక్షలు టోకరా

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో గత రెండు మూడు నెలలు గా సైబర్ నేరగాళ్ల బారిన పడి కొంత మంది ఆర్థికంగా నష్టపోయిన సంఘటన జరిగాయి. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరు తున్నారు. గత నెల రోజుల క్రితం గోనెగండ్లకు ఓ మాజీ సైనికుడికి ఫోన్లో ఎలాంటి షరతులు లేకుండా లోన్ ఇస్తామని మెసేజ్ తన ఫోన్కు వచ్చింది దాని నమ్మి ఆ లింక్ను ఓపెన్ చేశాడు. అంతే తన అకౌంట్ లో ఉన్న రూ. 3లక్షలు క్షణకాలంలో మాయ మై పోయాయి. గత ఏడాది చివరిలో హచ్ కైరవాడి గ్రామానికి చెందిన వ్యక్తికి అపరిచిత వ్యక్తి నుంచి ఒక ఫోన్ వచ్చింది. నాకు రూ. 50వేల అమౌంట్ గూగుల్ పేలో కావాలి నగదును నేను వెంటనే ఇస్తాను అంత నమ్మకం లేకపోతే గోనెగండ్ల పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్నాను రండి కాని వెంటనే రూ.50 వేలు గూగుల్ పే చేయాలని పోన్ లో నమ్మబలికాడు. దీంతో సదరు వ్యక్తి తాను కోరిన నగదును గూగ ల్ పే చేశాడు. అనంతరం గోనెగండ్ల పోలీస్ స్టేషన్ దగ్గర కు వచ్చి చూడగా అక్కడ ఎవ్వరు లేరు. తానకు వచ్చిన పోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది. ఒంటెడు దిన్నె కు చెందిన వ్యక్తికి కూడా సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.18వేలు పోగొట్టుకున్నా డు. ఇటీవల టెక్నాలజీ పెరగడంతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా స్కామ్లకు పాల్పడుతున్నారని అందులో భాగం గానే తాజాగా జంప్డ్ డిపాజిట్ స్కామ్ పేరుతో కొత్త మోసం వెలుగులోకి వచ్చాయి. చాల మంది ప్రజలు భారీగా డబ్బును కోల్పోతున్నారు. జంప్డ్ డిపాజిట్ స్కామ్ అనేది యూపిఐ వినియోగదారులను లక్ష్యంగా చేసుకొని వల పన్నుతున్నారన్నారు. నేరగాళ్లు బ్యాంక్ ఖాతాల్లో రూ. 5వేలు లేదా అంతకంటే ఎక్కువ జమ చేస్తారు. ఖాతా లో డబ్బు జమ అయినట్లు ఒక నోటిఫికేషన్ ఎస్ఎంఎస్ రూపంలో ఖాతాదారుడికి వస్తుంది. ఆ సమయంలో ఖాతాదారుడు బ్యాలెన్స్ చెక్ చేయడానికి యూపీఐ ఓపెన్ చేసి పిన్ నెంబర్ ఎంటర్ చేస్తే నేరగాడికి యాక్సెస్ అభిస్తుంది. దీంతో ఖాతా లో ఉన్న మొత్తం డబ్బు మాయమైపోతుంది.

# లక్షడప్పులు....వేలగొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ**



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు...వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ఆదివారం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సీనియర్ ఎమ్మార్పిఎస్ నాయకులు నాయకంటి గిడ్డయ్యమాదిగ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994జూలై 7వ తేదిన స్థాపించి గత 30 సంవత్సరాల నుండి ఎన్నో ఉద్యమాలను తలపెట్టి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని మాదిగలకి జరుగుతున్న అన్యాయం పట్ల ఎస్సి వర్గీకరణ రిజర్వేషన్ల కొరకు అనేక మైన పోరాటాలు ఎమ్మార్పిఎస్ చేసిందన్నారు. కావున ఫిబ్రవరి 7వ తేదిన నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు మాసపోగు ఎర్రబజారుమాదిగ, మాజీ జడ్పిటిసి ఐజయ్యమాదిగ, జె.బజారుమాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు పసుల దేవదానంమాదిగ, మోషే మాదిగ, పసుల బజారి, పరశురాముడు, నారాయణ, చంద్ర, శివరాజు, చంద్రశేఖర్‌మాదిగ, పాల్గొన్నారు.

# ఈనెల 7న ఛలో హైద్రాబాదుకు మాదిగలు తరలి రావాలి



**ఆస్పరి, మేజర్ న్యూస్:** ఈనెల 7న ఛలో హైద్రాబాద్‌కు మాదిగలు తరలి రావాలని ఎంఎస్‌పి మండల అధ్యక్షులు రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పిఎస్ ఆస్పరి మండల ఇంచార్జీ చిన్న సంజన్న మాదిగలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మార్పిఎస్ శ్రేణులతో కలిసి ఆస్పరి పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఆస్పరి మండలం నుండి ప్రతి మాదిగ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పులి కరుణాకర్ మాదిగ, గోవింద మాదిగ, సింగరాయ మాదిగ, ఉలతప్ప మాదిగ, మల్లేష్ మాదిగ, రోగన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంస్కరణల పేరుతో పాఠశాలలను నిర్వీర్యం చేయడం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థలో నూతన సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయ డం తగదని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహాదేవప్ప పేర్కొన్నా రు. ఈ సమావేశం ఎస్టీయు ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్ష త వహించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జి.ఓ నెం.117రద్దు పేరుతో ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరుతో గ్రామస్థాయిలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ, 117 జి.ఓ ద్వారా మిగిలిపోతున్నస్కూలు అసిస్టెంట్లను 3,4,5 తరగతులు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయు జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం అయిపోయేలోపు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోజిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజ నేయులు, మండల ప్రధాన కార్యదర్శి, నాయకులు సుధాకర్ బాబు, రామాంజనేయులు, ఎస్ఎస్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల్లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారికి పోలీసులు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధి పై పోలీసులు ఆరాతీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని నిరంతరం నిఘా ఉంటుందని పోలీసులు తెలిపారు.

# ఏపిపిఎస్‌సి ప్రత్యేకం — మోడరన్ ఆంధ్రా హిస్టరి-డైరెక్ట్ ప్రశ్నలు — టెస్ట్ సిరీస్

**1. ఈ క్రింది వారిలో జస్టిస్ పార్టీ తరుపున మద్రాస్‌కి ముఖ్యమంత్రి కాని వారిని గుర్తించండి.**
1. బొబ్బిలిరాజా
2. పానుగల్లు రాజా
3. కుమారస్వామి రాజా
4. కె.వి.రెడ్డి నాయుడు

**2. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి ఎవరు?**
1. సి. రాజగోపాలాచారి
2. టంగుటూరి ప్రకాశంగారు
3. ఒ.పి. రామస్వామి రెడ్డియార్
4. బొబ్బిలిరాజా

**3. 1953 అక్టోబర్1న ప్రారంభమయి 1956 అక్టోబరు 31న ముగిసిన ఆంధ్రారాష్ట్రంలో ఎన్నిసార్లు రాష్ట్రపతి పాలన విధించారు?**
1. ఒకసారి 2. రెండుసార్లు
3. మూడుసార్లు
4 రాష్ట్రపతి పాలన విధించలేదు.

**4. 1956 నవంబరు నుండి ప్రారంభమయి 2014 జూన్ 2న ముగిసిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కారణాలు ఏవయినా గాని ఎన్నిసార్లు రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది?**
1. మూడుసార్లు 2. రెండుసార్లు
3. ఒకసారి 4. నాలుగుసార్లు

**5. 1983-84లో అత్యంత వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న గవర్నర్‌ని గుర్తించండి.**
1. రామ్‌లాల్
2. శంకర్‌దయాళ్ శర్మ 3. కె.సి. అబ్రహం
4. కృష్ణకాంత్

**6. ఆంధ్రప్రదేశ్ మొదటి స్పీకర్ ఎవరు?**
1. సి.ఎం. త్రివేది
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. ఎస్. వెంకట రామయ్య
4. రొక్కం లక్ష్మీ నరసింహం దొర

**7. 1934లో మొదటి రాయలసీమ మహాసభ సమావేశం మద్రాస్‌లో జరిగింది. 1935 రెండవ రాయలసీమ మహాసభ సమావేశం జరిగింది ఎక్కడ?**
1. తిరుపతి 2. కర్నూల్
3. కడప 4. నంద్యాల

**8. 1937లో మద్రాస్‌లో రాయలసీమ-ఆంధ్రా నాయకుల మధ్య జరిగిన శ్రీబాగ్ ఒడంబడికపై ఎంతమంది సంతకాలు చేసారు?**
1. 7 2. 8
3. 12 4. 6

**9. అప్పటి మద్రాస్ ముఖ్యమంత్రి పానుగల్లు రాజా (1921-27) కాలంలో 1926 ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్రా విశ్వవిద్యాలయం విజయవాడలోని హోటల్ సెవిల్‌లో ప్రారంభమయింది. కాగా ఈ విశ్వ విద్యాలయాన్ని విశాఖపట్నానికి మార్చిన సంవత్సరం ఏది?**
1. 1930 సెప్టెంబరు 5
2. 1930 అక్టోబరు 5 3. 1931 జూన్ 4
4. 1930 డిసెంబరు 6

**10. ప్రస్తుతపు పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, ఇంతకుమునుపు ఏ రాజ్యాంగ పదవిలో పనిచేసినారు?**




1. గవర్నర్ 2. కేంద్రమంత్రి
3. స్పీకర్ 4. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్

**11. 1914 బెజవాడలో న్యాపతి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభ ఎన్నవది?**
1. 2వది 2. నాల్గవది
3. ఆరవది 4. ఎనిమిది

**12. ఆంధ్రదేశంలో మొట్టమొదటి కమ్యునిస్టు పత్రిక ఏది?**
1. విశాలాంధ్ర 2. ప్రజాశక్తి
3. చిత్రగుప్త 4. నవయుగ

**13. జన్మభూమి అనే జాతీయోద్యమ పత్రికను ప్రారంభించినది హిస్టరీ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనే గ్రంథాన్ని రచించినది?**
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. న్యాపతి సుబ్బారావు
3. టంగుటూరి ప్రకాశం
4. భోగరాజు పట్టాభి సీతారామయ్య

**14. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మహిళా స్పీకర్ ఎవరు?**
1. శ్రీమతి ప్రతిభాభారతి
2. పుతుంబాక భారతి
3. నన్నపనేని రాజకుమారి
4. ఎర్నెని సీతాదేవి

**15. బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ అయిన జస్టిస్ పార్టీ తొలి సమావేశం 1917లో మద్రాసు వెలుసల ఆంధ్రాలో ఎక్కడ జరిగినది?**
1. కోయంబత్తూరు 2. తిరువణ్ణామలై
3. పులివెందుల 4. బిక్కవోలు

**16. నాగలి ఇల్లు, చక్రం ఏ రాజకీయపార్టీ యొక్క అధికార చిహ్నం?**
1. సిపిఐ 2. సిపిఎం
3. టిడిపి 4. సిపిఎంఎల్

**17. ఈ క్రింది గ్రంథాలలో సరికాని జతను గుర్తించండి.**
1. నా జీవన నౌక - గొట్టిపాటి బ్రహ్మయ్య
2. నా జీవిత యాత్ర - న్యాపతి సుబ్బారావు
3. నా జీవిత యాత్ర - టంగుటూరి ప్రకాశం
4. నా జీవిత కథ - అయ్యదేవర కాళేశ్వరరావు

**18. ఆంధ్రరాష్ట్రం 1953లో ఏర్పడగా హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడినది ఎన్నడు?**
1. 1764 2. 1769
3. 1757 4. 1724

**19. కప్పలు అనే నాటకాన్ని రచించినది?**
1. ఆరుద్ర 2. సి.నా.రె.
3. శివారెడ్డి 4. ఆత్రేయ

**20. ఆంధ్రదేశంలో 'కర్నూల్ సర్క్యులర్' ఏ సందర్భంగా సంచలనాత్మకం అయినది?**
1. వందేమాతర ఉద్యమ సందర్భం
2. క్విట్ ఇండియా ఉద్యమ సందర్భం
3. ఉప్పు సత్యాగ్రహ సందర్భం
4. సహాయనిరాకరణ ఉద్యమ సందర్భం

**21. ఉప్పు సత్యాగ్రహం సమయాన ఆంధ్రాలో అరెస్టయిన మొదటి మహిళ?**
1. ఉన్నవ లక్ష్మీ బాయమ్మ
2. ఆచంట లక్ష్మీ రుక్మిణీపతి
3. భారతి దేవీరంగ
4. దువ్వూరి సుబ్బమ్మ

**22. 'జమీన్ రైతు' పత్రికను నెల్లూరు వెంకట్రామా నాయుడు నెల్లూరులో ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
1. 1931 2. 1930
3. 1942 4. 1929

**23. నవయుగ వైతాళికుడు బిరుదు పొందినది ఈ క్రింది వారిలో ఎవరు?**
1. గుర్రం జాషువ
2. గురజాడ అప్పారావు 3. బోయి భీమన్న
4. దేశిరాజు పెదబాపయ్య

**24. "వీరగంధం తెచ్చినారము, వీరుడెవ్వడో తెలుపుడి" - ఈ గీతం పాడినది ఏ సందర్భంలో?**
1. వందేమాతరం
2. శాసన ఉల్లంఘనం 3. క్విట్ ఇండియా
4. ఆంధ్రా రాష్ట్ర పోరాటంలో

**25. 1934 లో ఆంధ్రా సోషలిస్టు పార్టీని విజయవాడలో స్థాపించినది?**
1. మద్దూరి అన్నపూర్ణయ్య
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. ఎన్.జి. రంగా
4. క్రొవ్విడి లింగరాజు

**జవాబులు :**
**1)3, 2)1, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)1, 10)3, 11)1, 12)3, 13)4, 14)1, 15)3, 16)3, 17)2, 18)4, 19)4, 20)2, 21)2, 22)2, 23)2, 24)2, 25)3**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# విద్య, ఉద్యోగ సమాచారం



**పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు తేదీలు**

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 28వ తేదీ నుంచి నవంబరు 11వ తేదీలోపు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. ఆలోపు కట్టలేని వారు ఆలస్య రుసుముతో చెల్లించాలి. నవంబర్ 12వ తేదీ నుంచి నవంబరు 18వ తేదీ వరకు చెల్లిస్తే రూ.50, నవంబర్ 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు రూ.200.. నవంబరు 26వ తేదీ నుంచి నవంబరు 30వ తేదీ వరకు రూ.500 ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. పాఠశాల లాగిన్ ద్వారా ప్రధానోపాధ్యాయులు చెల్లించవచ్చు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125, సప్లిమెంటరీ రాసేవారు మూడు సబ్జెక్టుల వరకు రూ.110, అంతకంటే ఎక్కువ ఉంటే రూ.125, వృత్తి విద్యా విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలి. వయసు తక్కువగా ఉండి పరీక్షలకు హాజరయ్యే వారు రూ.300.. మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరమయ్యే వారు రూ.80 చెల్లించాలి. పూర్తి వివరాలకు విద్యార్థులు తమ పాఠశాల ప్రధానో పాధ్యా యులను సంప్రదించి తెలుసుకోవచ్చు.

**ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజు....**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21వ తేదీ నుంచి నవంబరు 11వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ.1000 ఆలస్య రుసుముతో నవంబరు 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ.600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ.275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ.165 చొప్పున ఫీజు చెల్లించాలి.

**ఏపీపీఎస్సీ కొత్త చైర్‌పర్సన్‌గా ఏఆర్ అనురాధ..**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీపీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ పోలీస్ అధికారిణి ఏఆర్.అనురాధ ప్రభుత్వం నియమించింది. ఏఆర్ అనురాధ ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారి.

**గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతం**

తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు అన్ని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. పటిష్ట భద్రత ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు. 67శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

**కాళోజీ వర్సిటీ నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్రంలోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్లు విడుదల చేసింది. మేనేజ్‌మెంట్ కోటాలో బీడీఎస్ ప్రవేశాల్లో భాగంగా రెండో దశ కౌన్సెలింగ్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి మాప్‌అప్ రౌండ్ నిర్వహిస్తోంది. ఈ మేరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించింది. బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్, బీఎన్‌వైఎస్ కోర్సుల్లో ప్రవేశాలకూ ప్రకటన వెలువరించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఆయుష్ కాలేజీల్లో ప్రవేశాలకు కన్వీనర్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్ ప్రక్రియ కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని విద్యార్థులకు సూచించింది. పూర్తి వివరాలు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ**

తెలంగాణలో విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి డిస్కంలు రంగం సిద్ధం చేశాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, వరంగల్ కేంద్రంగా ఉన్న ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థల్లో కలిపి 3,500 వరకు జేఎల్‌ఎం, ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి ఈ నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ**

ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. త్వరలో జరగబోయే మెగా డీఎస్సీకి సంబంధించి 26 జిల్లా కేంద్రాల్లో స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత డీఎస్సీ శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి స్టైఫండ్ కింద రూ.1500లతోపాటు స్టడీ మెటీరియల్ కొనుగోలుకు రూ.1000 అదనంగా అందిస్తారు.

సూర్య



# "ఆదో" నీ.. చిల్లర రాజకీయాలు

గతంలో ఓ రకం..
ఇప్పుడు మరో రకం.
8 నెలల్లో కబ్జాలమయం.
దొంగలు భాగున్నారు...
అధికారులు బలి
అవుతున్నారు.
రోజుకో రోత
రేపుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి

**వాణిజ్య రంగంలో రెండవ ముంబాయిగా పేరున్న ఆదోని నేడు రోత రాజకీయానికి కేంద్ర బిందువుగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రీతిలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జాల పర్వం కొనసాగుతుంది. ఎమ్మెల్యే పార్థన్న అనుచరగణం చేస్తున్న కబ్జాల గుట్టు ఓ సినిమాలో బ్రహ్మానందం చేస్తున్న దొంగతనాలను తలపిస్తోంది. చేస్తున్నారు...ఇట్టే దొరికిపోతున్నారు. బజార్లో అభాసుపాలై అన్నకు చెడ్డ పేరు తెస్తున్నారు. ఆ మరక నుంచి తప్పించుకోవడానికి గత ఎమ్మెల్యే హయాం లో జరిగిన కబ్జాల చిట్టాను తెరమీదకి తెస్తున్నారు. దీంతో ఆదోనిలో రచ్చ రచ్చ రోత రోత గా రాజకీయం మారింది. ఈ దరిద్రాన్ని కళ్ళారా చూడలేక, చెవులారా వినలేక జనం అసహ్యించుకుంటున్నారు.**

**ఆ దో ని మేజర్ న్యూస్ :** ఆదోని లో రాజకీయం అధికారుల జీవితాలను బలి తీసుకునే స్థాయికి చేరింది. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య ఉన్న విభేదాలు చాలక ఇక ప్రతిపక్ష రాజకీయంతో అన్ని శాఖల అధికారులు అవస్థలు పడుతున్నారు. వారం రోజులుగా తెలుగుదేశం, బిజెపిల మధ్య కొనసాగుతున్న డీలర్ పోస్టుల వాటాల కేటాయింపు రెవిన్యూ అధికారులకు తల నొప్పిగా మారింది. రెండు పార్టీల నాయకులు చేస్తున్న ఒత్తిడి అధికార యంత్రాంగానికి ప్రాణ సంకటంగా మారింది. సాక్షాత్తు ఓ అధికారి పెట్రోల్ పోసుకుని చనిపోవడం ఒక్కటే మిగిలి ఉంది అన్న మాట ఆయన నోట వినిపించిందంటే ఆదోని లో రాజకీయ పరిస్థితి ఎంతగా చేయి దాటిపోయిందో అర్థం చేసుకోవచ్చు.

**నిజాయితీ ని నిరూపించుకోండి... వైసీపీ.**

ఎమ్మెల్యే పార్థసారథి తన నిజాయితీని నిరూపించుకునే సమయం ఆసన్నమైంది అని వైసిపి కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు, ఎన్నికలయ్యాక ఎనిమిది నెలలుగా కూడా కేవలం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పై అవినీతి ఆరోపణలతో పాటు కబ్జాలు చేశారని విమర్శలు తప్ప ఆదోని పట్టణానికి చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. రోజు సాయి మాట ఎత్తనిదే నిద్రపోని ఎమ్మెల్యే పార్థసారథి ఒక్క కేసు లో నైనా రుజువు చూపించారా అని ఆయన సవాల్ విసిరారు. ఎమ్మెల్యే స్నేహితుడు డాక్టర్ రవి కిరణ్ ఆధార్ కార్డు మార్పు చేసి స్థలాన్ని కబ్జా చేసి రిజిస్టర్ చేయించుకుంటే ఆయనను ఎందుకు జైల్లో పెట్టించలేకపోయారని ప్రశ్నించారు. బతికున్న వ్యక్తిని చనిపోయాడని సృష్టించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు ని రిజిస్టర్ చేస్తే వారిని ఎందుకు కాపాడారని నిలదీశారు. తాజాగా అలసంద గుత్తి గ్రామంలో 30 సెంట్లు స్థలాన్ని కబ్జా చేసి బండలు పాటిస్తే ఆయన మీద ఎందుకు చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని విమర్శించారు. మీరు మీ అనుచరులు పైకి మంచి మంచి మాటలు చెబుతూనే లోలోపల కబ్జాలు, అవినీతి దందాలు,అక్రమాలు చేస్తున్న విషయాలను ఆదోని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వాటి నుంచి తప్పించుకోవడానికి అనవసరంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జపం చేస్తున్నారని మండిపడ్డారు. మీకు నిజంగా నీతి, నిజాయితీ ఉంటే సిట్టింగ్ జడ్జి ద్వారా గతంలో జరిగిన కబ్జాల పైన ఈ 8 నెలలుగా జరుగుతున్న కబ్జాల పైన విచారణ జరిపించాలని కోరారు. అనవసరంగా నోరు పారేసుకోవడమే కాకుండా చిల్లర మనుషుల చేత చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. ఇది మీ మంచికే అని చెప్పారు.

## మంత్రి టిజీ భరత్‌ను కలిసిన జిల్లా ఎస్పీ



మంత్రి టిజీ భరత్‌కు పూలమొక్కను అందచేస్తున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా పరిశ్రమల, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజీ భరత్‌ను ఆదివారం మంత్రి నివాసంలో మంత్రి నివాసంలో కలిసి పూలమొక్కను అందచేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు.

## కొలనుభారతిలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పూజలు

### భూమా వీర వెంకట నాగిరెడ్డికి అక్షరాభ్యాసం



కుమారునికి అక్షరాభ్యాసం చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వసంత పంచమి సందర్భంగా ఆత్మకూరు నల్లమలలో వెలసిన కొలనుభారతి క్షేత్రాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన కుమారుడు భూమ వీర వెంకట నాగిరెడ్డి దర్శించుకున్నారు. సరస్వతి అమ్మవారి సమక్షంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనయుడు భూమా వీర వెంకట నాగిరెడ్డి కి అక్షరాభ్యాసం చేయించారు. గర్భాలయంలో సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పాత్రికేయులతో ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడారు. గతంలో తాను పర్యాటకశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొలను భారతి, సంగమేశ్వరం క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని ఇప్పుడు కూడా మన రాష్ట్రంలోని ఏకైక సరస్వతి క్షేత్రం కొలనుభారతి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తామని అఖిలప్రియ అన్నారు. ఆమె వెంట డాక్టర్ వసంత తదితరులు ఉన్నారు.

# సాంకేతికతతో టీవీ మెకానిక్‌లు ముందుకు సాగాలి





పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్, డాక్టర్ రవికృష్ణ, ఫిరోజ్‌లు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా టీవీ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్యశెట్టి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని టీవీ మెకానిక్‌లు అభివృద్ధి చెందాలని చెప్పారు. ప్రభుత్వ తరపు నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని కోరారు. అనంతరం టీవీ మెకానిక్స్‌కు అవసరమైన పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలుగుదేశం జిల్లా కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర టీవీ యూనియన్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ, నూతన అధ్యక్షులు జయపాల్, కార్యదర్శి శివయాదవ్, శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

## నిత్యాన్నదానమునకు 50 వేల విరాళం





ఆలయ సిబ్బందికి నగదును అందజేస్తున్న భక్తులు

**పాణ్యం, మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, యస్. కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణేశ్వర స్వామి సన్నిదిలో భక్తుల సౌకర్యార్థం నిర్వహించే నిత్యాన్నదానమునకు భక్తులు 50 వేలు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఇ.ఓ యం.రామక్రిష్ణ ఆదివారం తెలిపారు. పాణ్యం మండలం, యస్.కొత్తూరు కుచెందినస నందివర్గంలోని వాసం ఉంటున్న శిరసాని వెంగళరెడ్డి తన కుమారుడు కీ//శే// శిరసాని సాయి సంతోష్ రెడ్డి జ్ఞాపకార్థంస కుటుంబ సభ్యులుశిరసాని వెంగళరెడ్డి, శిరసాని కోటేశ్వరమ్మ, శిరసాని లోకేశ్వర రెడ్డి వారు 50 వేలు రూపాయలునగదు అధికార సిబ్బందికి సమర్పించారు.వారికి ఆలయర్యాదలతో అభిషేకములు,అర్చనలు, నిర్వహించి ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, శిరసాని మిలిటరి సుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో శారీరక ధృడత్వం...

## మానసికోల్లాసం



క్రీడాకారులతో ఎమ్మెల్యే కోట్ల, డిఎస్‌పి శ్రీనివాసులు, నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదవుతో పాటుగా క్రీడలలో పాల్గొంటే శారీర ధృడత్వంతో పాటు మానసికోల్లాసం ఉంటుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ ప్రాక్టిస్, కబడ్డీ కోర్ట్, షటిల్ కోర్ట్, బ్యాట్మింటన్ కోర్ట్, స్కెటింగ్ ట్రాక్‌ను ఆదివారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడా కార్పొరేట్ వ్యాపార సంస్థలకు ఊడిగం చేసేవిధంగా కేంద్ర బడ్జెట్



మాట్లాడుతున్న రామాంజనేయులు

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశంలో సంపాదన సృష్టించే వారిని,అమూల్యమైన సేవలందించే వారిని విస్మరించి బడా కార్పొరేట్ వ్యాపార సంస్థ లకు ఊడిగం చేసేవిధంగా ఉందని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి కె రామాంజనేయులు తన అబిప్రాయాన్ని వ్యక్తం చేశా రు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2024ఎన్నికల ముందు చేతివృత్తి దారుల సంక్షేమం కోసం విశ్వకర్మ యోజన పథకం కింద 18రకాల చేతి వృత్తిదారులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని గొప్పలు చెప్పుకొని మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం చేతివృత్తి దారులను పూర్తిగా విస్మరించిందన్నారు. నిరంతరం కష్టపడి పనిచేసి దేశానికి అన్నం పెట్టే రైతును,దేశ సంపాదన సృష్టిస్తున్న కార్మిక వర్గాన్ని ,రైతాంగానికి తోడుగా ఉన్న వ్యవసాయ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులలో కోత పెట్టడం,తరతరాలుగా వృత్తి నైపుణ్యంతో దేశానికి సేవలందిస్తున్న చేతి వృత్తిదారులకు ఆత్మగౌరవంతో జీవించేం దుకు ఆర్థికంగా ఆదుకునేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యం,ఉపాధి కల్పించడం వంటి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కోత విధించి సామాన్యులను విస్మరించిందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమైన నిధులు,కడపలో ఉక్కు పరిశ్రమకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ఊసే లేదన్నారు.